రావిచెట్టు చల్లగా వుంది. ఆ నీడన "ఆ చల్లబాటు వేళ" ఆఫీసింకా చల్లగా పనిచేసుకుంటోంది. ఆ వాతావరణంలో రావిచెట్టుమీద డేగకాళ్ళమధ్య చిక్కుకుని ఫలహారం కాబోతున్న కప్ప అరుపుల్ని.... పట్టించుకునే దెవరు?




తప్పుతుందా? అదరా బాదరాగా అన్నాంతిని– ఎండ పెళ పెళమంటూ వుంటే బయల్దేరేను, వేసంగి వెళ్ళినా వేసంగి బాబులా గుంది. ఎండంతా నా పరమే.

ఆరు మైళ్ళ మట్టిరోడ్డు! నెత్తి మాడి పోతున్నా బస్సు అందుతుందో అందదో అన్న భయం ముందుకు గెంటేస్తూ వుంటే ఉరకలువేస్తూ నడిచాను. నడక జోరు నాకు తెలియకుండానే పెరిగిపోయింది. పెద్ద రోడ్డు చేరేసరికి తలప్రాణం తోక్కొచ్చింది. ఆరు మైళ్ళు ఏకబిగిని నడవడం అంటే మాటలా!

వాడిళ్ళు వెయ్యి మొదలై నాడి ధర్మమా అని కుర్రవాడొకడు రోడ్డు వార పుచ్చకాయలు పెద్ద రాసి పెట్టుకుని, అమ్ముతున్నాడు. ఓ పుచ్చకాయ అప్పుడే కోస్తూ జంగిట్లో పెడుతున్నాడు. బతికించావురా నాయినా అని రెండుపుచ్చకాయ ముక్కలు కొనుక్కొని పీక ఆర్చుకుపోతున్నదేమో గింజలు నోట్లో కొస్తూవుంటే, పుత్తూపుత్తూ ఎదురుగా రోడ్డు మీద ఉమ్ముతూ పుచ్చకాయ నీళ్ళు మింగుతూ - అమ్మయ్య అమ్మయ్య - అని పైకే అనుకుంటూ రెండుముక్కలూ తినేశాను. మళ్ళా మరో రెండు—మళ్ళా మరో రెండూ పుచ్చుకున్నాను! తినేశాను. దా హ ం దాహం! ఒకటే వెర్రి దాహం! నల్లగా నా ముందు రోడ్డుమీద అసహ్యంగా పుచ్చకాయ గింజలు పడి ఉన్నాయి.

ఖర్మ. చూసుకోలేదు! పుచ్చకాయ నీళ్ళు గుండెలు మీంచి చొక్కా నిండా కారి ఎర్రెర్రగా చారలు కట్టేశాయి! అంతేనా! మోచేతిదాకా లోపలికి కారి కుడి చేతి చొక్కా చెయ్యంతా మరక కట్టేసింది!

చేతి సంచీలో తువ్వాలుంది, లుంగీ ఉంది. మరో జత బట్టలు లేవు! వెళ్ళుతున్నది ఆఫీసు పనిమీద! నలుగుర్నీ కలియాలి. అవసరమైతే ఆఫీసరుగారి ఎదటా పడాలి! తొడుక్కున్న చొక్కా కాస్తా తగలడ్డది!

ఇహనేం చెయ్యడం? ఏదో పల్లెటూరి వాణ్ణే ఎలాగ ఉంటేనేం? నన్నూ నా రూపాన్నీ చూసి అక్కడ పనులు చెయ్యరు. అక్కడ పని జరిగే సాధనం పట్టుకునే బయలుదేరేనుకదా అని సర్దుకున్నాను.

ప్రాణంపోయి వచ్చినట్లయింది పుచ్చ

జరిగిన తప్పు ద్వారా లాభము పొందిన వారంతా దోషులే.

—ఒక ఫ్రెంచి సామెత

చట్టాలు కొన్నిసార్లు నిద్రించవచ్చును. కాని అవి చనిపోవు.

—ఒక న్యాయసూత్రం

అత్యధికశక్తి వున్న వ్యక్తి దానిని అత్యల్పంగా వుపయోగించాలి.

—సెనికా

కాయ ముక్కలతో! ఆ ఎండలో రావడాన్న బుర్ర పని చేయడంలేదు. గడ గడలాడి పోయాను. చేతిన వాచీ లేదు. చుట్టుపక్కల ఎవడి దగ్గరా వాచీ లేదు. రెండు గంటలయిపోయిందేమో అని!

తెలివి తెల్లారినట్టే ఉంది. ఇంతకీ బస్సు వచ్చిందో లేదో అక్కడున్నవాళ్ళనడిగితే చెపుతారు కదా! ఆ వివేకం కలిగి అడిగితే బస్సు యింకా రాలేదని కాస్త చల్లటి మాటచెప్పేరు. కుదుటపడి రోడ్డు కిటూ అటూ పచార్లు చేశాను. ఎండ ఎండ ఒకటే ఎండ!

రోడ్డు వార టీ పాక ఉంది. జనంతో నిండి కిటకిట లాడుతున్నది. అది వటినంత మంది నీడకోసం అందులో దూరి పోయారు. మా చిన్నప్పుడు రోడ్డు కిటూ అటూ పెద్ద పెద్ద మర్రి చెట్లు ఉండేవి. అవన్నీ గాలి వానలకి అయమైపోయాయి. చెట్లు నరకడానికి గొడ్డళ్ళు పని చేస్తూనే ఉన్నాయి. కాని చెట్లు పెంచే నైజం పెరగ లేదు! నేనూ టీ కొట్లోకి దూరేను.

బనీను చెమటకి పూర్తిగా తడిసిపోయి వొంటికి అంటుకుపోయింది. చొక్కా చంకలకి అంటుకుపోయింది.

రెండు గంటలు కావస్తున్నదేమో కాస్త టీ నీళ్ళు పోసుకుందామనిపించింది ఆ పరిస్థితిలో వేడిగా టీ తాగడమేమిటని పిస్తున్నది. పాకలో నీడకోసం దూరినందుకు కొట్టువాడికో కప్పు చెప్పడం న్యాయమని టీ పుచ్చుకున్నాను.

వేడిగా ఉన్నా టీ తాగుతూ ఉంటే ప్రాణం లేచి వచ్చింది. వేడికి వేడే విరుగుడు. సగం టీ అయినా తాగలేదు. బస్సు వస్తున్న శబ్దం చెవుల్లో పడ్డది. ఓ పక్క టీ తాగాలనిపిస్తున్నా సగం టీతో కప్పు అక్కడ పెట్టేసి రోడ్డుమీదికి పరిగెట్టేను. నాకన్నా ముందు చాలా మంది ప్రయాణీకులు బస్సుమీదికి ఎగబడ్డారు. సీటు దొరుకుతుందో లేదో అని తోపులాటలో ప్రవేశించి బస్సులోకి వెళ్ళాను. సీటు ఆక్రమించాను.

జేబులో కాయితాలు, కొంచెం డబ్బూ ఉంది. అవి పదిలంగా ఉన్నాయో లేదో అని తనిఖీ చేసుకున్నాను. ఎక్కడా జేబు కాటుగాళ్ళేకదా! ఊళ్ళు పెరిగాయి. వాళ్లతో పాటు పోలీసు స్టేషన్లూ పెరిగాయి. కానిస్టేబులుకి సరివడా జేబు కాటుగాళ్ళు పెరిగిపోయారు, జేబుపదిలంగానే ఉన్నది. హమ్మయ్య—అని పైకే అనుకున్నాను అక్కడికో మజిలీ అయింది.

తాలూకా గ్రామం బస్సు చేరే సరికి చీకటి పడ్డది. ఊరు చిన్నది. మూడే మూడు లాడ్జింగులు ఉన్నాయి. రాత్రికి ఎక్కడో ఒక చోట గది తీసుకుని మకాంవెయ్యాలి. మర్నాడుఉదయం పెందరాళే ఆఫీసుకి హాజరు కావాలి. అందుకు ఈపాటు తప్పదు కదా!


ఒక లాడ్జివాడు ఖాళీలు లేవు అన్నాడు. రెండోవాడు సింగిల్ రూమ్ లేదు, డబులు రూము ఇస్తానన్నాడు. పన్నెండు రూపాయలు ఏకంగా చెప్పేడు, మూడో లాడ్జి ఆఫీసుకి బాగా దూరం. దగ్గర్లో ఉంది, హైరాణా చాలా పడ్డాను, ఇహ నెక్కడికని వెళ్ళడం, పోతే పోనీ వెధవ డబ్బని డబులు రూము తీసుకున్నాను. సింగిల్ రూమ్ అయితే ఐదారు రూపాయలకి వచ్చేది. ఏంచేస్తాంలేనప్పుడు? అందులోనే బోర్డింగూ ఉంది. ఇంత తిని పడుకున్నాను. పొద్దున్న లేచి ఆఫీసుకి పోయి మధ్యాహ్నానికల్లా పని పూర్తి చేయించుకుంటే రాత్రికి ఇల్లు చేరవచ్చు. కృతార్థుణ్ని అవుతాను.


నిద్ర పట్టి చావలేదు. దరిద్ర గొట్టు ఫేను ఒకటే బడబడా: అది వెయ్యకపోతే ఆ దిక్కు మాలిన గదిలో వూపిరి సలవదు. దోమలూ వాటిమాట యేమిటి! గదిలో తిరుగుతున్నది బడబడ శబ్దం, వేడి ఆవిరి. అందులోనే దొర్లగా, దొర్లగా యెప్పుడో కాస్త కునుకు పట్టింది. మళ్ళా దానంతటదే తెలివి వొచ్చేసింది. కిటికీలోంచి చూస్తే కొబ్బరితోట కళ్ళకి నిండుగా కనబడ్డది. కొబ్బరాకులునల్లగాకదుల్తున్నాయి. ఆకాశంలో అక్కడోటి అక్కడోటి చుక్కలుతగ్గిపోయికనబడుతున్నాయి కాకులు కోళ్లు అరవడం లేదు కాని, తెల్లారగట్ల అయింది. మళ్లా కునికితే ప్రమాదమని లేచిపోయి కాలకృత్యాలుతీర్చుకునిస్నానం చేసి గదిలోకి వస్తే, లాడ్జింగు మీద కాకులరుస్తున్నాయి. దూరంగా రోడ్డు మీద

## మారిపోయిన కథ

కంసుడు మళ్ళీ పుడితే
కథ ఇప్పుడోసారి మొదలుపెడితే
అప్పటిలాగే ఆకాశవాణి
చెల్లెలి అష్టమ గర్భం గురించీ
అతగాడి ఆయుష్కాలం వివరించీ
చెపితే ఏమవుతుంది...,?
ఏమీ కాదు.
కథే మారిపోతుంది.
కాన్పే కాకుండా కాన్పులవుతుంది.

—టి. యస్. కళాధర్





"నిప్పులు చిమ్ముకుంటూ
నింగికి నేనెగిరి పోతే"

ఫొటో : సి. హెచ్. మున్ని, విజయవాడ

కొన్ని కాకులు వారి గుంపుగా ఉన్నాయి. అవి, ముందు రోజు మధ్యాహ్నం నేను చూసి, ఉమ్మేసిన పుచ్చకాయ గింజల్లాగ కనబడ్డాయి!

పొద్దున్నే వేళకి నా కాయితం చూడ వలసిన గుమస్తాగారి టేబిలుకి చేరు కున్నాను. ఆయనగారి టేబిలు మీద "అర్జంటు" "వెరీఅర్జంటు" అంటూ ఫైళ్ళు అటూ ఇటూ టేబిలు మీద దొంతులు దొంతులున్నాయి.

గుమస్తాగారికి సర్వం తెలుసు. నేనొస్తానని తెలుసు. నేనెందుకొస్తానో తెలుసు. నాకేం చెయ్యాలో తెలుసు. నేనేం చెప్ప నక్కరలేదు. 'ఫలానా' అన్నాను. 'ఔను' అన్నాడు. దాగా గడుసు, రాటు దేరినవాడు.

'చూడండి' అన్నాడు. అటూ ఇటూ వున్న ఫైళ్ళు వాడికి మనమూ చెప్పొచ్చు! "వెరీ అర్జంటు" అంటే తాపీగా అని "అర్జంటు" అంటే యింకా తాపీగా అని. గుమస్తాలకి తాపీ పనివాళ్ళు అని పేరు ఎందుకు రాలేదో! ఇళ్ళు కట్టే వాళ్ళకి తాపీవాళ్ళు తాపీ మేస్త్రీలు అంటారు. అన్యాయంగా:

ఆ గుమస్తాగారిని మనమేదో అండం. మనపని అవకతవక చేసుకోవడంకన్నా ఆ గాడిదకాళ్ళు పట్టుకుని, పనికాస్తా ఆ పూట చేయించుకుని, కాయితం పట్టుకుని రాత్రికి వూరు చేరుకోవడం లాభసాటి అయిన వ్యవహారం.

అందేత వాణ్ణే సుప్పో ఇంద్రుడివి చంద్రుడివి అని నా మొర నేను మనవి చేసుకున్నాను.


"నేను పల్లెటూరి వాణ్ణి. నిన్న మధ్యాహ్నం బయలుదేరి రాత్రి ఇక్కడ పడి ఉంటే మీ దగ్గరకు రాగలిగాను. ఇవాళ పని కాక పోయిందా రేపు ఇక్కడ ఉండి పోవలసివస్తుంది." అందుకు కాస్త దయ చూప వలసిందని చెప్పాను: మొత్తుకున్నాను.

"సరే కాఫీ తాగి వస్తాను మీరు ఇక్కడే ఉండండి" అన్నాడు. ఆ మాత్రం లౌక్యం ఎరిగిన వాణ్ణే కాబట్టి ఆయనగారి వెంటబడి వెళ్ళాను. వాడు చేస్తున్నది గోచిపాత ఉద్యోగమే అయినా వాడి కుర్చీ అడుగున ప్రభుత్వం "పవరు" అణువంత ఉంది. అణువులో శక్తి ఎంత ఉందో ఇప్పుడు మనందరికీ తెలుసు. వాడి కాఫీ బిల్లు చెల్లించి వాడికివ్వ వలసినంత ముడుపూ చెల్లించి వచ్చాను.

"అయ్యా నేను చెయ్యవలసినది చేస్తాను. అదిగో ఆ టైపిస్టు ఉన్నాడే-వాడు కాయితం కొట్టకపోతే మీకు సంతకం కాదు. వాడితో చెప్పి ఉంచుకోండి" అని సరి అయిన సలహా ఇచ్చాడు. వాడి దగ్గరకే పోయి ముందుగా చెప్పుకోవలసినది చెప్పుకుని, ఇచ్చుకోవలసినది ఇచ్చుకున్నాను. వాడు సుముఖుడయాడు. వాడి గోడు వాడు కాస్త పెద్దవాణ్ణే వచ్చానని నాకు చెప్పాడు.

"కాయితం నా దాకా రానీయండి. అలాగే. నా అప్పు మీకు రానివ్వను. చూడండి, మీ అదృష్టం నా అదృష్టం ఏమిటో నిన్న టైపు కావలసినవే బండెడు న్నాయి. ఇవాళ ఇంకెన్ని వస్తాయో! ఆఫీసుకి ఒక్కణ్ణే టైపిస్టుని! ఎంతకని చస్తాను? ఏదో ఇలాగ ఈడ్చుకొస్తున్నాను. నాకు తెలుసు యెప్పుడో పోనాడు నా చెయ్యికి పక్షవాతం వొచ్చి పడుతుంది" అన్నాడు. నా పని కాస్తా అయినాక నీకు తప్పకండా పక్షవాతం రావాలి అను కొన్నాను. అలాగ అనుకోడం అన్యాయమేకాని అలాగే అనుకొన్నాను.

ఎంత వేగంగా పని అవుతుందన్న ఆశ ద్దాతో నే నక్కడనుంచి కదలలేదు. ఆఫీసు, ఆఫీసు ఆవరణా చాలా అందంగా వున్నాయి. పెద్ద రావి చెట్టు గోల్కొండ నవాబుల కాలం నాటిది ఆఫీసు ఆవరణలో వుంది. దాని నీడలో ఆఫీసు మరిడమ్మ మందిరంలా

## వాక్చిత్రం

గోదావరి నీళ్ళు
నిశ్చలంగా కదులుతున్నాయి.
ఏదో తెరచాప
చలన రహితంగా నడుస్తోంది.
ఇసుక తిప్పల మధ్య
వాన చినుకుల నిశ్శబ్దంలో
ఎవరిదో ఒక యిల్లు
నిర్లిప్తంగా తడుస్తోంది.

—'జయసూర్య'

ఉంది. ఆఫీసు పనుల కోసం వచ్చినవాళ్ళ గుంపులు గుంపులుగా దాని కింద చతికిల పడి, కొందరు గొంతి కిలా కూర్చొని గుసగుసలాడుకొంటున్నారు. ఆఫీసులో నా కాయితం కదలడం లేదు కాని, పొద్దు చూస్తూ ఉంటే మీదికి, ఇంకా మీదికి, లేచి పోతున్నది. చెట్టు కింద పశువులు కొన్ని. గాడిదలు కొన్ని వచ్చి పోతున్న కుక్కలు. మనుషుల్తో పాటు అవీ చెట్టు కిందనే ఉన్నాయి. పొద్దుటి నుంచి సోడాల కుర్రాళ్లు సోడా సోడా అని అరుస్తున్నా సోడా బుడ్డి కొట్టిన చప్పుడు ఎక్కడా విన బడలేదు. చల్లగా ఉంది. రావిచెట్టు చల్లగా నీడ ఇస్తున్నది. దాని గుణం అది.

ఉన్నట్టుండి రావి చెట్టు శిఖరంలోంచి కప్ప అరుపులు వినబడ్డం మొదలెట్టింది. పాము నోట్లోపడి అరుస్తున్న కప్ప అరుపులు.

"కప్పని పట్టుకు పాము చెట్టుమీదికి పోయింది" అని పైకే అన్నాను.

"పాము కాదండి దేగ. ఏ చెరువులోనో కప్పని పట్టుకుని చెట్టుమీద కొచ్చింది" అన్నాడు తెలిసిన పల్లెటూరి వాడు. నేనూ పల్లెటూరివాణ్ణే. దేగ కప్పని పట్టుకుని చెట్టుమీద పెట్టుకు తినడం చూడ లేదు. పాము నోట్లో కప్పని చాలాసార్లు చూశాను.

మెడ మీదికెత్తి కొమ్మల్లోకి చూడగా చూడగా దేగని చూశాను. కొమ్మమీద వాలి కాళ్ళ మధ్య కప్పని పెట్టుకుని పొడుచుకు తింటున్నది. కప్ప ప్రాణాలు పోతూ అరుస్తున్నది. దేగ తెల్లగా రెక్కలు రెండూ విప్పి విదలించుకొంది. ఎంతో అందంగా ఉంది. మళ్ళీ కాళ్ళ మధ్య కప్పని పొడుచుకు తిండం మొదలెట్టింది. కప్ప అరుస్తూనే ఉంది. బహుశా దేగ చెవికి కప్ప అరుపులు ఇంపుగాను, నోటికి దాన్ని పొడుచుకు మింగుతున్న ముక్కలు రుచిగానూ ఉంటాయి కాబోలు.

నా మెడ తిమ్మిరెక్కిపోయింది. ఎత్తి చెట్టు శిఖరంలోకి చూడడాన్న మెడ బెణికింది. మెడ సవరించుకుని సవరించుకొని సరి చేసుకున్నాను. అంతట్లో కప్ప అరుపులూ కట్టిపోయాయి. కప్ప స్వాహా అయిపోయింది.

బాగానేవుంది. కప్పని దేగ తింటుందని తెలుసుకున్నాను. మరోసారి గుమాస్తా గారి దగ్గరకు పరిగెట్టేను. కాయితం తయారుచేసి పంపారు, గుమస్తాగారిస్థానం కదిలింది. ఇహ టైపిస్టుకి చేరాలి. వారు టైపు చెయ్యాలి. ఆఫీసరుగారి సంతకం కావాలి. ఆ ఫైలు బైట పడలేదు. కాలం గిర్రున తిరిగిపోతున్నాది. పదైంది, పదకొండయింది. టైపిస్టుకి చేరలేదు. భోజనానికి వెళ్ళయినా వచ్చాను కాను. ఇహ భోజనానికి వెళితే ప్రమాదమే. అదేదో చూసుకుని కాయితం పుచ్చుకునే వెళ్ళాలి.

రావి నీడ చల్లగా ఉంది. రావి నీడలో ఆఫీసు మరీ చల్లగా ఉంది. పన్నెండు దాటాక నా కాయితం టైపిస్టుకి చేరింది. ధన్యోస్మి!

టైపిస్టు దొంతులకి దొంతులు టైపు చెయ్యవలసినవి పెట్టుకుని ఉన్నాడు. దొంతిలోంచి కాయితం తీస్తున్నాడు, దోచుకుంటున్నాడు. వారి దగ్గరకెళ్ళాను.

"మీరొచ్చారా ఇదిగో రెండే రెండు అర్జంటుఉన్నాయి. వెంటనేమీదికొట్టిస్తాను. ఒక్క నిమిషం కూర్చోండి" అన్నాడు. పక్కనే కావిడి పెట్టెమీద కూర్చున్నాను.

ఏం లాభం? నేను చూస్తూ ఉండగా జీపు వచ్చింది. రావి నీడలో ఆగింది. ఆఫీసరుగారు బైటకు వెంటనే వచ్చారు. జీపు ఎక్కి వెళ్ళిపోయారు. ఉదయమే ఆఫీసు. మధ్యాహ్నం లేదు. నాపని ఆ రోజుకి హుళక్కి!

"రేపు ఉదయం రండి. నేను కాయితం సిద్ధంగా ఉంచుతాను. తొమ్మిది కాకుండా వెళ్ళిపోదురుగాని" అన్నాడు టైపిస్టు.

రాత్రికి ఇంటి కెళితే పొద్దున్నే రావడం ఎలాగ? మరో రోజు డబుల్ రూమ్ అద్దె కట్టుకుని ఉండవలసిందే! పొద్దున ఆఫీసుపనికాదు. కాని దూరా భారం నుంచి వచ్చే నా బోటిగాళ్ళకి మహా ఇబ్బంది. ఐతే ఆఫీసుల్లో పనిచేసే వాళ్ళకి చల్లబాటు వేళ చల్లగా పనులు చేసుకోడానికి బాగుంది.


మర్నాడు మాత్రం నా పని వెంటనే అయిందా? ఇంకో రోజు కూడా ఉండిపోవాలి కాబోలు ననే భయంతో మధ్యాహ్నం రెండుగంటలదాకా రావిచెటు నీడలో పడివుంటే, యిహ ఆఫీసు కట్టేస్తారు అనగా నా కాయితం నా చేతికి వచ్చింది.

రావిచెట్టులోంచి పక్షి అరుపు వినబడ్డది. ఏ పక్షి అరిచిందో నాకు తెలియలేదు. నేను విన్న అరుపు కాదు. దేగే అయి వుంటుంది.

కాయితం భద్రంగా జేబులో పెట్టుకుని గేటు దాటుతున్నాను. బంట్రోతు పరిగెట్టుకొచ్చి అడ్డు పడ్డాడు. వాడి వెనకే మరో బంట్రోతు వచ్చాడు.

"వాళ్ళది" వాళ్ళకి ముట్టచెప్పి బస్సు కెళ్ళాను.

ఆఫీసు పనులన్నీ చల్లబాటువేళ చల్లగా అవుతున్నాయి.



"ఏ రేయి చీకట్ల
నీ చేయి తుడుచునో
ఏ పొద్దు పొడుపులో
నీ ప్రేమ మొలుచునో"

—విశ్వేశ్వరరావు

చిత్రం: వి.యస్.రావు, తెనాలి